

లలితా కుమారమంగలం తదితరులు

# కోవైలో మహిళా సమస్యలపై జాతీయ సదస్సు

**కోయంబత్తూరు, న్యూస్‌టుడే:** మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై నగరంలో జాతీయ సదస్సు ప్రారంభమైంది. జాతీయ మహిళా సంస్థ ఆధ్వర్యంలో కోయంబత్తూరు ఎట్టిమడైలోని అమిర్దా విశ్వవిద్యాలయంలో మంగళవారం రెండు రోజుల ఈ సదస్సు ప్రారంభమైంది. మహిళలు కుటుంబ పెద్దలుగా ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించడానికి ఏర్పాటుచేసిన ఈ సదస్సులో మహిళా హక్కులపై పోరాడుతున్న పలువురు ఔత్సాహికులు పాల్గొన్నారు. జాతీయ మహిళా సంస్థ అధ్యక్షులు లలితా కుమారమంగలం ఈ సందర్భంగా విలేఖర్లతో మాట్లాడుతూ గృహిణులు, బాలికలపై జరుగుతున్న వేధింపులకు అడ్డుకట్ట వేయడానికి పాఠ్యాంశాలు ఉన్నప్పటికీ వాటిని బోధించడానికి ఉపాధ్యాయులు భయపడుతున్నారని విమర్శించారు. మహిళలు పనిచేసే చోట, బహిరంగ ప్రదేశాల్లో వారికి అభద్రత పరిస్థితులే ఉన్నాయని వివరించారు. బస్సుల్లో జరిగే వేధింపులపై నిఘా ఉంచడానికి బస్సుల్లో నిఘా కెమెరాలు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టారనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. కార్యక్రమంలో కోయంబత్తూరు స్వర్గా ఫౌండేషన్ నిర్వాహక ట్రస్టీ స్వర్ణలత, కోయంబత్తూరు ఫ్యామిలీ కోర్టు న్యాయవాది వెన్నెల తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో పాల్గొన్న ప్రతినిధులు